TIMES OF VARTHA (16-03-2025)MA_times of varha main (13-2).qxd 3/16/2025 6:37 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ ఆదివారం, 16 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 220 పేజీలు 08 వెల : 6/-





## ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానంపై

# 18న సీఈసీ భేటీ..

న్యూఢిల్లీ: ఆధార్ కార్డుకు ఓటర్ ఐడీని అనుసంధానం చేసే దిశంగా సీఈసీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఓటరు ఐడీల్లో అవకతవకలు జరుగుతన్నాయని ఇటీవల అనేక ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. నకిలీ ఓటరు జాబితా ద్వారా బీజేపీ.. మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో గెలిచిందంటూ టీఎంసీ ఇటీవల ఆరోపించిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓటరు కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేసే అంశంపై కేంద్ర హెూంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటూ యూఐడీఏఐ సీఈవోతో భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఎలక్టోరల్ డేటాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వివిధ శాఖల అధికారులతో సీఈసీ మంగళవారం సమావేశం అవనున్నారని ఆ శాఖ వర్గాలు తెలిపారు. సుమారు 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఓటర్ ఐడీ కార్డు డూప్లికేట్ సమస్యకు మూడు నెలల్లో చెక్ పెట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఏప్రిల్ 30లోగా అన్ని జాతీయ, రాష్ట్రాలకు చెందిన పార్టీల నుంచి కూడా సూచనలు కోరతారని చెబుతున్నారు. అదేవిధంగా దీనిపై బూత్ స్థాయి ఏజెంట్లు, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లతో పాటూ ఎన్నికల ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు సీఈసీ వర్గాలు తెలిపాయి. ఓటర్ల జాబితాను ఆధార్ డేటాబేస్‌తో అనుసంధానించేందుకు చట్టం అనుమతిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసే అంశంపై ఎలాంటి గడువూ నిర్దేశించలేదని ప్రభుత్వం పార్లమెంట్‌లో తెలిపింది. ఓటరు జాబితాలతో తమ ఆధార్ వివరాలను అనుసంధా నించని వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించరని కూడా ప్రభుత్వం పేర్కొంది.

## కేసీఆర్ దమ్ముంటే

# అసెంబ్లీకి రావాలి

*అభివృద్ధిని అడ్డుకుంటే సహించం..*

- గవర్నర్ ప్రసంగంలో ఉండేది మా పార్టీ మ్యానిఫెస్టో అంశాలే తప్పేంటి?
- ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాలకు పెద్దన్నే
- 32 సార్లు కాదు.. ఇంకో 300 సార్లు ఢిల్లీ వెళ్తా
- కేంద్రం నుంచి అనుమతులు తెచ్చుకోవడం ముఖ్యమంత్రిగా నా విధి
- మీడియా పేరుతో నోటికొచ్చినట్టు మాట్లాడితే బట్టలూడదీసి కొడతాం
- అబద్ధాల పునాదులపై ప్రభుత్వాన్ని నడపం అంతా పారదర్శకమే
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటుంటే చూస్తూ ఊరుకోబోనని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేతకు నీతి, జాతి లేదని ఘాటుగా విమర్శించారు. దమ్ముంటే ఆయన అసెంబ్లీకి రావాలన్నారు. అవసరమైతే స్పీకర్ ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావుతో ప్రత్యేకంగా మాట్లాడి, ఆయన ఎప్పుడు వస్తానంటే అప్పుడు అంశాలవారీగా చర్చలు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాలు విసిరారు. శనివారం శాసనసభలో గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన రెండు గంటల సేపు మాట్లాడారు. ఈ సందర్భంగా గడచిన 15 నెలల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. అదే సందర్భంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని మాటలతో చీల్చిచెండాడారు. ముఖ్యంగా ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావుపై తీవ్రంగా ఫైర్ అయ్యారు. భారతంలో దుర్యోధనుడు మడుగులో దాక్కుంటే శ్రీకృష్ణుడు బయటకు వచ్చేలా చేశాడనీ, అదే విధంగా ప్రతిపక్షనేతను బయటకు లాగి, అసెంబ్లీకి రప్పిస్తామని అన్నారు. అసెంబ్లీలో తాను కానీ, తమపార్టీ ఎమ్మెల్యేల నుంచి కానీ ఆయన గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా చూసుకొనే బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల వికృత మాటలు, విచిత్ర చేష్టల్ని

మిగతా 7లో..



## కృష్ణా జలాల పాపం

# కాంగ్రెస్‌దే..

- వాళ్ల నిర్లక్ష్యం వల్లే నీటి పంపకాల్లో అన్యాయం
- తెలంగాణకు 299 టిఎంసిలు తాత్కాలిక కేటాయింపే
- మాజీ మంత్రి హరీష్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జ లాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్ల క్ష్యం వల్ల 299 టిఎంసిల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టిఎంసిల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ చావును సిఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం

మిగతా 7లో..

# 41 దేశాలపై ట్రంప్ ప్రయాణ నిషేధం



అమెరికా ప్రెసిడెంట్ గా రెండో సారి బాధ్యతలు చేపట్టిన డ్రోనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. భద్రత విషయంలో రాజీలేని నిర్ణయాల్లో భాగంగా 41 దేశాలను ప్రయాణ నిషేధ జాబితాలో చేర్చారు. జాతీయ భద్రతా పరమైన ముప్పును గుర్తించడానికి అమెరికాలో ప్రవేశం కోరే విదేశీయులందరికీ తీవ్రంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలని జనవరి 20నే అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్ జారీ చేసిన ట్రంప్ 41 దేశాలపై కొత్తగా ట్రావెల్ బ్యాన్ విధించారు.తాజాగా జారీ అయిన మెమోలో 41 దేశాలనూ మూడు ప్రత్యేక గ్రూప్ లుగా విభజించారు. వీటిలో ముఖ్యంగా ముస్లిందేశాలు ఇరాన్, ఆఫ్గనిస్తాన్, సిరియా, గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, యెమన్,తో పాటు క్యూబా, ఉత్తర కొరియా వంటివి ఉన్నాయి. ఈ దేశాల విషయంలో పూర్తిగా వీసాలను సస్పెన్షన్ చేస్తారు.రెండో గ్రూప్ లో దక్షిణ సుడాన్, హైతీ, లావోస్, ఎరిట్రియా వంటి ఐదు దేశాలు ఉన్నాయి. ఈ దేశాల వీసాలపై పాక్షిక సస్పెన్షన్ ఉంటుంది. ఈ దేశాలకు పర్యాటక వీసాలు, విద్యార్థి వీసాలతో పాటు వలస వీసాలపై తీవ్ర ప్రభావమే ఉంటుంది. కొన్ని మినహాయింపులు ఇచ్చే వెసులుబాటు లేకపోలేదు.మూడో గ్రూప్ లో పాకిస్తాన్, భూటాన్, మయన్మార్ సహా 26 దేశాలు ఉన్నాయి. అయితే చిన్న మెలిక పెట్టారు. ఆయా దేశాల ప్రభుత్వాలు 60 రోజులలోపు లోపాలను పరిష్కరించడానికి కృషి చేయని పక్షంలో అమెరికా వీసా జారీని పాక్షికంగా నిలిపివేసే విషయాన్ని పరిశీలిస్తామని మెమోలో స్పష్టం చేశారు.ఈ జాబితాను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో సహా, అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఆమోదించవలసి ఉంది. అందువల్ల ఈ లోగా జాబితాలో కొన్ని మార్పులు జరిగే అవకాశం లేకపోలేదు.డోనాల్డ్ ట్రంప్ మొదటిసారి ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఏడు ముస్లిమ్ దేశాల ప్రయాణికులపై మొదటసారి నిషేధం విధించారు. ఈ విధానాన్ని 2018లో అమెరికా సుప్రీంకోర్టు ఆమోదించే ముందు అనేక మార్పులు జరిగాయి.




# ముంబయిదే టైటిల్

- డబ్ల్యూపీఎల్ చాంపియన్‌గా ముంబయి ఇండియన్స్
- ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు హ్యాట్రిక్ పరాజయం
- మహిళల ప్రీమియర్ లీగ్ 2025

ముంబయి : ముంబయి ఇండియన్స్ మురిసింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో రెండోసారి చాంపియన్‌గా అవతరించింది. శనివారం బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో మూడుసార్లు ఫైనలిస్ట్ ఢిల్లీ క్యాపిటల్స్‌పై ముంబయి ఇండియన్స్ 8 పరుగుల తేడాతో మెరుపు విజయం సాధించింది. తొలి సీజన్లో టైటిల్ కొట్టిన ముంబయి ఇండియన్స్.. మళ్లీ మూడో సీజన్లోనూ విజేతగా నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ముచ్చటగా మూడోసారి భంగపాటు తప్పలేదు. వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకున్న మెగ్ లానింగ్ సేన.. టైటిల్ పోరులో హ్యాట్రిక్ పరాజయం చవిచూసింది. 150 పరుగుల ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఆఖరు వరకు పోరాడినా.. 20 ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులే చేసింది. కెప్టెన్ మెగ్ లానింగ్ (13), షెఫాలీ వర్మ (4), జెస్ జొనాసెన్ (13), అనాబెల్ సూథర్‌లాండ్ (2) ఛేదనలో విఫలం అయ్యారు. జెమీమా రొడ్రిగస్ (30, 21 బంతుల్లో 4 ఫోర్లు), మారిజానె కాప్ (40, 26 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్యాపిటల్స్‌ను రేసులో నిలిపారు. ఆఖర్లో యువ ప్లేయర్ నికి ప్రసాద్ (25 నాటౌట్, 23 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) పోరాడినా ఫలితం దక్కలేదు. చివరి ఓవర్లో 14 పరుగులు చేయాల్సి ఉండగా క్యాపిటల్స్ తేలిపోయింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో నటాలీ సీవర్ (3/30), అమేలీ ఖేర్ (2/25) రాణించారు. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66, 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో చెలరేగింది. నటాలీ సీవర్ (30, 28 బంతుల్లో 4 ఫోర్లు), అమన్జోత్ కౌర్ (14 నాటౌట్) రాణించారు.

## కేసీఆర్‌కి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగించిన భాషను తెలంగాణ సమాజమంతా వ్యతిరేకిస్తున్నదని, తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాం డ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ హుందాగా రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి ప్రయోగించిన భాషను తాము ప్రయోగించలేమని, కాబట్టి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... ఇద్దరు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారని, ఆ నేపథ్యం లో ప్రభుత్వాన్ని ఎవరైనా విమర్శిస్తే బట్టలు ఊడదీసి ఊరేగిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తెలంగాణ చరిత్రలో ఇది చీకటి

మిగతా 7లో..

# పల్లా VS భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపిం చారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర

మిగతా 7లో..

TIMES OF VARTHA (16-03-2025)MA_times of varha main (13-2).qxd 3/16/2025 6:37 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## సమస్యలపై పోరాటాలతో ముందుకు సాగుతున్న సిఐటియు

### ఆదరిస్తున్న కార్మిక వర్గం

### యువ కార్మికుల చేరికలతో మరింత బలపడుతున్న సిఐటియు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల సొంతింటి కల, ఇతర సమస్యల పైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఆందోళనలు పోరాటాలతో ఏరియాలో కార్మికుల్లో యూనియన్ కు విశేష ఆదరణ లభించడంతోపాటు యువ కార్మికుల చేరికలతో యూనియన్ కు మరింత బలం చేకూరుతూ, యూనియన్ మరింత బలపడుతుందని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన ద్వార సమావేశంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో సూరజ్, నరేందర్ అని ఇరువురు కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం వెంకట్ స్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, సిఐటియు గా సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామని తెలిపారు. స్ట్రక్చరల్ సమావేశాలు టిబిజికేఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరగకపోతే ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను విమర్శిస్తున్న ఏఐటియుసి నాయకులు, గతంలో ప్రాథమిక సంఘంగా ఏఐటీయూసీ గెలిచిన రెండు ఏరియాలో స్ట్రక్చరల్ సమావేశాలు ఎందుకు పెట్టలేదని ఆత్మవిమర్శ చేసుకొని, కార్మికులకు వివరించాలని డిమాండ్ చేశారు. ఏరియాలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశాలలో లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ పదోన్నతులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జరుగుతున్న ప్రమాదాల తీరుపై అధ్యయనం చేసి, భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్య క్రమంలో యూనియన్ ఆర్గనైజర్లు ఆదర్శ్, విద్యాసాగర్, గని కార్మికులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలి

### హౌస్ డిస్మెంటలింగ్ కార్మికులకు కనీస వేతనాలు, బోనస్ అమలు చేయాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపి లో పనిచేస్తున్న హౌస్ డిస్మెంటలింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు బోనస్,సిఎంపిఎఫ్ అమలు చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జిఎం కు వినతిపత్రం అందజేస్తే,కార్మికులపై కక్ష్య సాధింపు చర్యతో సదరు కాంట్రాక్టర్ కార్మికుల విధులను ఆపివేయడం దుర్మార్గమైన చర్య అని,సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు.శనివారం శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కార్మికులకు టెండర్ ప్రకారంగా రావాల్సిన కనీస అన్ స్కిల్డ్ వేతనం 526 రూపాయలను బోనస్ కలిపి ఇవ్వాల్సిన కాంట్రాక్టర్ కేవలం 440 రూపాయలు మాత్రమే కార్మికులకు చెల్లిస్తున్నారని ఆరోపించారు.దీనిపై అనేక దఫాలుగా అధికారులకు వినతిపత్రం జరిగిందని,అందులో భాగంగా మార్చి 8న శ్రీరాంపూర్ ఏరియా జిఎం కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.దీంతో సదరు కాంట్రాక్టర్ కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ,కార్మికులందరి విధులను నిలిపివేయడం జరిగిందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు టెండర్ ప్రకారంగా రావాల్సిన కనీస వేతనం ఇవ్వకపోగా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం సమంజసం కాదని తెలిపారు. దీనిపై సింగరేణి అధికారులు స్పందించి,సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని, పాల్పడుతూ,కార్మికులను విధులకు తీసుకోకుండా,కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నిరసన,ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఫిరోజ్ ఖాన్, ప్రేమ్ కుమార్,గిరీష్, తేజ, సంపత్,టి వినోద్,పి వినోద్,వంశీ,సాయి,వెంకటేష్, సంతోష్, ప్రశాంత్, కార్తీక్లు పాల్గొన్నారు.

## నాగులవంచలో నేషనల్ బ్యాంక్ , ఆధార్ సెంటర్ ఏర్పాటుకు కలెక్టర్ హామీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నేషనల్ బ్యాంకు, ఆధార్ సెంటర్ లేకపోవటం వలన అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ,బోనకల్లో రెండు ప్రక్క ప్రక్కనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు ఉన్న విషయాన్ని జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ దృష్టికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు తీసుకొని రాగా స్పందించిన కలెక్టర్ తాసిల్దార్ని తక్షణమే ఆధార్ సెంటర్ సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకు కు సంబంధించి బ్యాంకు ఉన్నత అధికారులతో మాట్లాడి తక్షణమే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీఇచ్చినారు .కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ,గిరధావర్లు రఘు, జయకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ మల్లేశ్వరి, వ్యవసాయ శాఖ ఏవో మానస, ఏఈఓ కళ్యాణి, విద్యుత్ శాఖ సిబ్బంది, మండల నాయకులు కొప్పుల గోవిందరావు , నారపోగు కొండలరావు, తోటకూరి ప్రగతి,చట్టు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ ,చావా అరుణ్ కుమార్ ,ఆలస్యం బసవయ్య,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, తోటకూర నాగేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్, అంబటి లచ్చయ్య, కంభం నాగేశ్వరరావు,ముత్తినేని వెంకటేశ్వరరావు ,బైరి శ్రీరాములు, ఎల్లంపల్లి అప్పారావు ,పరిటాల లక్ష్మణ స్వామి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి .మురళీధర్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త




రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నదున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబా బాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి .మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు: వేసవి కాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స: వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.జాగ్రత్తలు: వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి,తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి,నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి,మత్తు పానీయాలు తీసుకోరాదు,ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల.పై బడిన వారు,అనారోగ్యంతో బాధ పడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు.అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.గమనిక: ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## రాజకీయ రసాయన శాస్త్రజ్ఞుడు కాన్షీరామ్

### ఘనంగా కాన్సీరామ్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ రాజకీయాల్లో రాజకీయ రసాయన శాస్త్రజ్ఞుడు కాన్సీరామ్ బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు.జిల్లా కేంద్రంలో శనివారం బిఎస్పీ వ్యవస్థాపకుడు కాన్సీరామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు.అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,కాన్షీరాం బహుజనులకు చేసిన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యం అని,తన సర్వస్వాన్ని త్యాగం చేసిన కాన్షీరామ్ అని తెలిపారు.దేశ రాజకీయాల్లో సామాన్యుడు సైకిల్ పై బయలుదేరి, విజయ తీరాన్ని చేరుకున్నాడని,చరిత్ర బహుజన మహనీయులందరినీ దేశానికి ,ప్రపంచానికి పరిచయం చేసింది కాన్సీరామ్ అని తెలిపారు.ఆయన ఆశయ సాధనతో పార్టీని జిల్లాలో గ్రామ గ్రామానికి తీసుకువెళ్తామని,రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో లక్ష్యాన్ని చేరు కుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్,మంచిర్యాల పట్టణ నాయకులు మడిపల్లి రాములు, జిల్లా



నాయకులు చెన్నూరి రాజు, కుమ్మరి కృష్ణ చైతన్య, సుందిళ్ల అశోక్, బేడ్డల రవి లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు హెల్త్ పెన్షన్ అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా హెల్త్ పెన్షన్ అమలు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ శనివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులు, పక్షవాతంతో మంచానికే పరిమితమైన వారికి, తీవ్ర కండరాల దుర్భలత లేదా ప్రమాదాల కారణంగా వీల్ చైరుకు, మంచానికి పరిమితమైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 వేల రూపాయల హెల్త్ పెన్షన్ ను ప్రతినెల అందిస్తుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులైన తలసేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా, డబుల్ ఎలిఫెంటియాసిస్ గ్రేడ్ 4, నిరంతర మూత్రపిండాల వ్యాధి, తీవ్ర కుష్టు వ్యాధికి, తీవ్రమైన బోదకాలు, పోలియో వ్యాధి, కిడ్నీ, లివర్, గుండె మార్పిడి అయిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సదరన్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా ప్రతినెల 15 వేల రూపాయల పెన్షన్తో పాటు, ఉచిత వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో సైతం ఇలాంటి హెల్త్ పెన్షన్ ను అమలు చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన విషయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత దుర్గం చిన్నయ్య, పలువురు బిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయడం జరిగిందని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన విషయంలో శనివారం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సబ్బని అరుణ్, ఎండి అలీ, తాళ్లపెల్లి మల్లయ్య, కాంపెల్లి రాజం, మద్దెల గోపి, గోగర్ల సత్యనారాయణ, ధర్మేందర్, రంగ రమేష్, దాగం చరణ్, సందీప్, పైడిమల్ల చంద్రశేఖర్, కలీం, శ్రావణ్, సతీష్ లపై బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## వినియోగదారుడు తన హక్కును తెలుసుకోవాలి




### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి వినియోగదారుడు తనకు గల హక్కులను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పౌరసరఫరాల శాఖ అధికారిలతో కలిసి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పెట్రోలియం సంస్థలు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన, మార్పు అనే అంశంపై ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం- 2025 నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్లో వస్తువుల కొనుగోలు చేసినప్పుడు వినియోగదారుడు ఎంపిక చేసుకున్న వస్తువు కాకుండా దెబ్బతిన్నది, వేరేది, మోసపూరితమైన వస్తువులు వచ్చినప్పుడు సంబంధిత ఆన్లైన్ సంస్థ పోర్టల్లో వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుందని, పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఆయా బ్యాంక్ శాఖలలో ఖాతా కలిగి ఉన్న వినియోగదారులు నగదు లావాదేవీల విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్లైన్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. హొటళ్ళు, రెస్టారెంట్లలో తినేందుకు వెళ్ళినప్పుడు వినియోగదారులకు అందించే ఆహారం నాణ్యతగా లేకపోయినా, ఆహారం తయారీలో సరైన నిత్యావసరాలు వినియోగించకపోయినా, సరైన ఆహారం అందించకపోయినా ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ప్రజలు తమ ఆరోగ్య అవసరాల కొరకు ఆసుపత్రికి వెళ్ళినప్పుడు సరైన వైద్య సేవలు అందించకపోయినా, వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందుల షాపులో మందులు ఇవ్వకపోయినా మెడికల్ బోర్డ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. మార్కెట్లో వివిధ వ్యాపార సంస్థల ద్వారా విక్రయించబడే వస్తువులు, సరుకులపై ముద్రించబడే కాలపరిమితికి సంబంధించి కొనుగోలు సమయంలో వినియోగదారులు పరిశీలించుకోవాలని, కాలపరిమితి ముగిసిన వాటిని విక్రయించినట్లయితే వాటి వలన కలిగే నష్టాలు, తీసుకోవలసిన చర్యలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటి ప్రపంచంలో ప్రతి ఒక్కరు సోషల్ మీడియాలో ఉంటున్నందున వినియోగదారుల హక్కులు, వినియోగదారుల కోర్టు వివరాలతో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ తో కలిసి వినియోగదారుల హక్కుల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వినియోగదారుల హక్కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నిరవదిక దీక్షకు బిజెపి సంఘీభావం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలో 5వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు. ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు డా కట్ట వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ ,ఎంఎస్పి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము జానరాజు మాదిగ బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ మాదిగలను చిన్న చూపు చూస్తూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు ద్వారా తీర్పు వచ్చినా కూడా ఆర్డినెన్స్ తెచ్చి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తున్నటువంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వన్ని రేవంత్ రెడ్డి ని హెచ్చరిస్తూ గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయొద్దని కొద్ది కాలం పాటు వాయిదా వేయాలని,వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి అని



మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మండల తహసిల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ , మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ , దక్కల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అంతాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-03-2025


# బదిలీపై వెళ్తున్న ఆర్ఐను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**రెవిన్యూ సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకున్న లక్ష్మణ్**

**బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డేగల వేలాద్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



గత కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై నేలకొండపల్లి మండలానికి వెళ్తున్న గూగులోతు లక్ష్మణ్ ను మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభకు మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మండల అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి,ఎస్సై కడగండ్ల మధుబాబు, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా 4సంవత్సరాల 5నెలల20రోజులపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గూగులోత్ లక్ష్మణ్ వారి సతీమణి విజయకి మండల ప్రెస్ క్లబ్ 1 సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ వృత్తిని అంకితభావంతో నిర్వహించి,విమర్శలకు తావు లేకుండా అందరి మన్నలను పొందడం కొందరి అధికారులకే సాధ్యమవుతుందని ఆకోవలోకే గుగులోతు లక్ష్మణ్ వస్తారన్నారు. విద్యార్థులకు ఏ విధమైన సర్టిఫికెట్ల అవసరమైన జాప్యం చేయకుండా వారికి అందించేందుకు లక్ష్మణ్ ఎంతో కృషి చేసేవారని వారి సేవలను కొనియాడారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి మాట్లాడుతూ బోనకల్ మండలానికి మొదట ఏ అధికారి రావాలన్న కొంత భయపడతారని అందుకు కారణం మండలంలో గల రాజకీయ పార్టీల పోరాటాలు, అవి కొంత మేరకు నిజమే అయినాకానీ ఈమండలానికి వచ్చిన అధికారి మండలం విడిచి వెళ్లాలంటే బాధతో వెళ్తారని ఆ విధంగా మండల నాయకులు పనిచేసే అధికారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని,పనిచేయని వారిని చేసేలా చేస్తారన్నారు. ఆర్ఐ లక్ష్మణ్ సుదీర్ఘకాలంగా రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం మీడియా ఆయన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే దిశ పనిచేసేవారని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు బదిలీపై వెళ్తున్న ఆర్ ఐ లక్ష్మణ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంద సత్యానందం,షేక్ బాజీ షరీఫ్,యంగళ గౌతం, నాగటి రాజశేఖర్,మాగి ముఖేష్ తదితరులున్నారు.

## ఘనంగా కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



లింగంపేట్ మండలం లోని కొండాపూర్ గ్రామం లో శనివారం రోజు గ్రామఅభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుస్తీ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ పండుగ అనంతరం మరుసటి రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు.ఈ కుస్తీలో ఆయా ప్రాంతాలకు చెందిన మల్లాయోధులు పాల్గొన్నారు. విజేత గా నిలిచినా మల్లాయోధులకు మొదటి కుస్తీ టెంకాయ, 2వ కుస్తీ రూపాయలు,చివరి కుస్తీ కి రెండు తులాల వెండి కడియం ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఆర్ఐను ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ

**రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గూగులోతు లక్ష్మణ్ బదిలీపై వెళ్ళటం మండల ప్రజలకు తీరని లోటు**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ లో గత కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై నేలకొండపల్లి మండలానికి వెళ్తున్న గూగులోతు లక్ష్మణ్ ను మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభకు మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి,ఎస్సై కడగండ్ల మధుబాబు,మండల విద్యాశాఖ అధికారి దామాలపుల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా 4సంవత్సరాల 5నెలల20రోజులపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గూగులోత్ లక్ష్మణ్ వారి సతీమణి విజయకి బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ... వృత్తిని అంకితభావంతో నిర్వహించి,విమర్శలకు తావు లేకుండా అందరి మన్నలను పొందడం కొందరి అధికారులకే సాధ్యమవుతుందని ఆకోవలోకే గుగులోతు లక్ష్మణ్ వస్తారన్నారు, పై అధికారులు ఏ పని అప్పగించిన మండలంలో ముందుండి ఆ పని పూర్తయ్యే వరకు అహర్నిశలు కృషి చేసే వ్యక్తి గూగులోతు లక్ష్మణ్ అని అన్నారు. ఉదాహరణకు మండల కేంద్రంలో ఓ పాఠశాలలో వర్షాకాల సమయంలో పాఠశాల మొత్తం వర్షం నీటితో నిండిపోయి విద్యార్థులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో కలెక్టర్ ఆదేశాలు మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నటువంటి లక్ష్మణ్ రెండు రోజులపాటు అహర్నిశలు కృషి చేసి పాఠశాల నుండి వర్షపు నీటిని దూరం చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించారని కొనియాడారు. మండలంలో ఎన్నో దశాబ్దాలుగా కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ గుగులోతు లక్ష్మణ్ అతికొద్ది కాలంలో ఆ సమస్యలను పరిష్కరించటంలో సఫలమయ్యారని ఆయన గుర్తు చేశారు. ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నటువంటి ఇలాంటి అధికారులకు అతి త్వరలో బోనకల్ మండలానికి ప్రమోషన్ ద్వారా తాసిల్దారుగా అధిరోహించాలని కొండ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు అధికారులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ

- వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం
- మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్
- బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్
- ఆదివాసీ లతో కలిసి సంహపంక్తి భోజనం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఆదివాసి కుటుంబాలకు పోలీసులు అండగా ఉంటారని, ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయిలో ఉండాలని, వారి సంక్షేమ పోలీసుల లక్ష్యం అని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ లు తెలిపారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన రాబిన్ హుడ్ ఆర్మీ, స్లో మ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా 3 ఇంక్లైన్, 5 ఇంక్లైన్, నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గూడెంలకు చెందిన 365 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల బియ్యం, 5 కిలోల గోధుమపిండి, 2 కిలోల పప్పును పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ ఐపిఎస్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ లు హాజరైయ్యారు. ఈసందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులను ఆదివాసీలు సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలుకుతూ, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, ఐపిఎస్ మాట్లాడుతూ, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని, తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి, వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ, వారి ఉన్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తారని తెలిపారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, కొన్ని సంఘ విద్రోహ శక్తులు వారిని ప్రలోభాలకు గురిచేసి, చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారని, వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని, సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని పోలీసులను సంప్రదించాలన్నారు. ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని, గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలీసులకు తెలియచేయాలని తెలిపారు. గత సంవత్సరంలో ఈ ప్రాంతం వారికి హైదరాబాద్ చెందిన రాబిన్ వుడ్ ఆర్మీ వారి సహకారంతో 69 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ఆదివాసి గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమార స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్,కన్నెపల్లి ఎస్ఐ గంగారం, భీమిలి ఎస్ఐ విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని చెన్నకేశవ ఆలయ కమిటీ వారు దేవస్థానం అర్చకులచే శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. తదుపరి ఈ కళ్యాణ అనంతరం ఆలయ కమిటీ వారు సాంస్కృతిక, కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతగా నిలిచిన వారికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర హస్త కళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ చేతుల మీదిగా బహుమతులు అందజేసి,మహా అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ అంగరంగ వైభవంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి భక్తులు తండోపతం లోగా వచ్చి ప్రతి సంవత్సరం నిర్వహించే కళ్యాణం కంటే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఆలయ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు,సభ్యులు దేశబోయిన వెంకటేశ్వర్లు, కొమ్మినేని రామారావు, పెద్ద గౌండ్ల వెంకటనారాయణ, తూము బిక్షం, రాంబాబు, అరుణ, మండల కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, తిరుపతి గోవిందరావు, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా,చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, మైనార్టీ నాయకులు కాసిం,గ్రామ పెద్దలు మల్లెల వెంకటేశ్వర్లు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలువలో పడిన ఇద్దరు యువకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని జక్కలదాన్ని తండా గ్రామ శివారులోని నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి దగ్గర హనుమాజీపేట్ గ్రామ పంచాయతీలోని సంగ్రామ్ నాయక్ తండ కు చెందిన ఇద్దరు యువకులు సిద్దు, రాజు, ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలోపడ్డారు. అటుగా వెళుతున్న ఉపాధి హామీ కూలీలు రాజు ను కాపాడారు అయితే సిద్దు మాత్రం గల్లంతయ్యారు. సిద్దు ను వెతకడానికి వేట కొనసాగుతుంది.

## స్పష్టమైన జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు ఈఆర్ఓలు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, డి చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారి కె వై ప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం- 2025లో భాగంగా ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6, 7, 8 ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో 271, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో 419, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 596 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, 2, 3 రోజులలోగా ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు అందించాలని, ఓటరు జాబితాలో మృతి చెందిన వారి వివరాలను బూత్ స్థాయి అధికారి, రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి తొలగించడంతో పాటు 2, 3 ఎపిక్ కార్డులు కలిగిన వారి వివరాలను పరిశీలించి, తొలగించాలని తెలిపారు. ఒక కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మినిట్స్ ఆఫ్ మీటింగ్ సంబంధిత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వివరాలు ఈ-మెయిల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలోబీసీయువతీయువకులకు ఆర్టీసీ సహకారంతో డ్రైవింగ్ కోర్సుల్లో 38 రోజుల (304 గంటలు) పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యబట్టు తెలిపారు. హెవీమోటార్‌వెహికిల్(హెచ్ఎంవీ), లైట్ మోటార్ వెహికిల్ (ఎల్ఎంవీ) శిక్షణ కోసం అభ్యర్థులుసంబంధిత జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయాల్లో ఈనెల15నుంచి31వరకుదరఖాస్తు అందజేయాలని సూచించారు. కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత సాధించి, వయసు 45 ఏళ్లలోపు ఉండాలని పేర్కొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలుకు మార్క్ పెడ్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కోసం త్వరలోనే మార్క్ పెడ్ సెంటర్‌ఏర్పాటు చేస్తామని మార్కెట్ సెంటర్ ని ఏర్పాటు చేస్తామని రైతులకు జిల్లా కలెక్టర్ ముజఫర్ ఖాన్ హామీ ఇచ్చారు. గ్రామంలోని గ్రామంలో సాగునీటి వనరులు పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజఫర్ ఖాన్ కి గ్రామస్తులు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ,అంబటి లచ్చయ్య తదితరులతోపాటు అనేకం మంది రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ,గిరధావర్లు రఘు, జయకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ మల్లేశ్వరి, వ్యవసాయ శాఖ ఏవో మానస, ఏఈఓ కళ్యాణి, విద్యుత్ శాఖ సిబ్బంది, మండల నాయకులు కొప్పుల గోవిందరావు , నారపోగు కొండలరావు, తోటకూరి ప్రగతి,చట్టు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు చావా అరుణ్ కుమార్ ,ఆలస్యం బసవయ్య,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, తోటకూర నాగేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్, కంభం నాగేశ్వరరావు,ముత్తినేని వెంకటేశ్వరరావు ,బైరి శ్రీరాములు, ఎల్లంపల్లి అప్పారావు ,పరిటాల లక్ష్మణ స్వామి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు ఆత్మీయ వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ లక్ష్మణ్, చీరల రమాదేవిలు బదిలీ కావడంతో శనివారం సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపి నాయక్ పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సభను రెవెన్యూ యంత్రాంగం మరియు మండల రేషన్ డీలర్ల సంఘం సంయుక్తంగా నిర్వహించారు. ఎమ్మార్వో అనిశెట్టి పున్నంచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈఓ దామల పుల్లయ్య, ఎస్సై కడగండ్ల మధుబాబు, మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు రెవెన్యూ డివిజన్ల అధికారులు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళా సంఘాలు, రేషన్ డీలర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అతి తక్కువ సమయంలోనే అన్ని గ్రామాల ప్రజలతోనూ ముఖ్యంగా రైతులతోనూ సత్సంబంధాలను కొనసాగించారు. దశాబ్ద కాలం నాటి సమస్యలను మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకుల సహకారంతో అత్యంత బాధ్యతాయుతమైన కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. మండల ఆఫీసుల పనితీరు మెరుగుపరిచి ప్రజల కోసం పనిచేయడానికి అన్నివేళలా సిద్ధంగా ఉన్నామంటూ ప్రజలలో ఒక సందేశాన్ని ఇచ్చి మండల ఆఫీసుల పట్ల మండల అధికారులు పట్ల గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గుగులోత్ లక్ష్మణ్ దంపతులను బీపీ నాయక్ సన్మానించారు, వారి తదుపరి ప్రయాణాన్ని, వ్యక్తిగత జీవితం వృత్తిపరమైన జీవితంలో విజయం సాధించాలని శుభాభినందనలు అందజేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-03-2025
4

# తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వరీ బాయి పేరు పెట్టాలి

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహమ్మద్ అలీ షబ్బీర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి తెలంగాణ పోరాట యోధురాలు జె. ఈశ్వరీ బాయి పేరు పెట్టి ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయంగా మార్చాలని డిమాండు చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,ఉద్యోగ సంఘాల నాయకులు, అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్, పూలే-అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. సభాధ్యక్షుడు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉద్యమకారురాలు జె. ఈశ్వరీ బాయి గొప్పతనాన్ని గుర్తించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఈశ్వరీ బాయి పేరు పెట్టాలనే ప్రతిపాదన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా, తెలంగాణ ప్రజా సమితి వైస్ ప్రెసిడెంటుగా తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొన్న నిఖార్సైన ఉద్యమకారురాలైన జె. ఈశ్వరీ బాయి పేరు పెట్టి ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయంగా మార్చాలని డిమాండు చేస్తున్నాం అన్నారు. ఆమె తెలంగాణ తొలి దశ ఉద్యమంలో చెన్నారెడ్డి తర్వాత రెండో స్థానంలో ఉన్న నాయకురాలు తెలంగాణ కోసం జైలు పాలైన మొట్టమొదటి మహిళ నాయకురాలు ఈశ్వరీ బాయి అని, అప్పటి ప్రభుత్వం పదవులు ఆశజూపినా ఆమె పదవుల కోసం ఆశపడలేదని, ఉద్యమాన్ని విడనాడలేదన్నారు. తెలంగాణ ప్రజల కోసం పదవులను తృణప్రాయంగా వదిలేసిన నిజాయితీ, నిబద్ధత కలిగిన నిఖార్సైన ఉద్యమకారిణి ఈశ్వరీ బాయి పేరు పెట్టడం వల్ల తెలంగాణ విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ కూడా పెరుగుతుందన్నారు. కాబట్టి తక్షణమే తెలంగాణ ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి, విశ్వవిద్యాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయంగా పేరును మారుస్తూ ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించాలని డిమాండు చేస్తున్నాం అని అన్నారు. అనంతరం కాన్షిరం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఈశ్వరి బాయి పేరును తెలంగాణ యూనివర్సిటీకి పెట్టేటట్టు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక కిషన్, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు గంట సదానందం, సీనియర్ దళిత నాయకులు సిద్ది రాములు, మాదిగ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్రఅధ్యక్షుడు కొక్కెర భూమన్న, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టెటి మోహన్ రావు, టీమ్ జిల్లా అధ్యక్షులు సక్కి ఉదయ్, సమత వాలంటరీ ఫోర్స్ అధ్యక్షుడు గొరికంటి లింగన్న, డిక్కీ జిల్లా అధ్యక్షుడు వెంకట రమణ, తెలంగాణ మాల మహానాడు యూత్ అధ్యక్షుడు కిరణ్ అనుపాల్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇత్వర్పెట్ లింగన్న, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు అజయ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్గుల్ సురేష్, ఎస్సి ఎస్టీ విద్యార్థి సంఘం తర్ల లక్ష్మణ్, గోలెం అరుణ్, అచ్చుథ్, రవి, రాము తదితరులు హాజరయ్యారు.

## ఈద్గాలను సందర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





నిజామాబాద్ పట్టణంలోని పలు ఈద్గాలను సందర్శించి రంజాన్ పండుగ వస్తున్న సందర్భంగా ఈద్గాల వద్ద వసతులను, అభివృద్ధి పనులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. పట్టణంలోని జదీద్ ఈద్గా, మదీనా ఈద్గా, ఐలే హదీస్ ఈద్గా, లను సందర్శించి మదినా ఈద్గా అభివృద్ధికి బోర్ మోటర్ అక్కడి స్థలాన్ని చదును చేయడానికి 300 ట్రిప్పర్ల మొరం వేయించడానికి, అలాగే పండుగ రోజు తాగునీరు, అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలాంటి అవకతవకలు జరగకుండా పనులన్నీ సమయానికి సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించారు.

## మానిక్ బండార్‌లో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల మానిక్ బండార్ గ్రామంలో బీజేపీ మండల నాయకుడు, మానిక్ బండార్ గ్రామ విడిసి అధ్యక్షులు వినోద్, రంజాన్ ఉపవాసాల సందర్భముగా మైనార్టీ సోదరులకు ఇఫ్తారు విందు ఇచ్చారు. ఈ సందర్భముగా వినోద్ మాట్లాడుతూ, మైనార్టీ సోదరులు భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఆచారిస్తారని రాత్రి మాత్రనే భోజనాలు చేస్తారని ఉదయం నుండి రాత్రి వరకు మంచినీరు కూడ ముట్టకుండా ఊవాసముండి, రాత్రికి నమాజ్ తరువాత దీక్ష విరామిస్తారని అన్నారు. ఇలాంటి భక్తులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ సందర్భముగా మైనార్టీ సోదరులు, వినోద్ ను షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 120 నుండి 150 మంది మైనార్టీ సోదరులు ఉన్నారు వీరితోపాటు కాంగ్రేస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పిట్లం మండల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలోని ల్యాండ్ రెగ్యులరైజేషన్ పురోగతిని (LRS) వంటి ఫీజు వసులు వివరములు తెలుసుకొని ప్రజలకు ఈ విషయముపై అవగాహన కల్పించి ఈనెల 31 తారీకు లోపల (LRS) ఫీజు చెల్లించినచో 25% రాయితీ కలదని తెలిపినారు మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మరియు అంగన్వాడి కేంద్రము పరిశీలించినారు తదనంతరం పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలాంటి ఆందోళనలు గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు తరగతి విద్యార్థులతో ఆంగ్ల పరిజ్ఞానాన్ని పరిశీలించి జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని కృషి చేయాలని ఆయన కోరారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మండల ప్రత్యేక అధికారి వామన్ రావు, విజయపాల్, పీడీ హౌసింగ్ సత్యనారాయణ, ఇన్చార్జి తహసిల్దార్ కమలాకర్, ఎంపీడీవో రాము, ఎంపీఓ సుధాకర్, ఏఈఈ మిషన్ భగీరథ మొగులయ్య, ఏఈ పి ఆర్ గోపాల్, డిటి ఈఈ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సంబంధిత శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పౌర సరఫరాల శాఖ, సివిల్ సప్లైస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలను తెలియజేస్తూ, చట్ట పరిధిలో ఎలాంటి సేవలు పొందవచ్చు, వస్తు, సేవలలో మోసాలు ఎదురైనప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై వినియోగదారులను చైతన్యపర్చే కార్యక్రమాలు నిర్వహించాలని వినియోగదారుల సంఘాలకు సూచించారు. వస్తువుల నాణ్యత, వాటి ప్రమాణాల గుర్తింపు తదితర అంశాలపై వినియోగదారులకు అవగాహన ఉన్నప్పుడే, నాసిరకం, నాణ్యతా లోపాలను గుర్తించి తమ హక్కుల కోసం ఫిర్యాధు చేయగల్గుతారని అన్నారు. వినియోగదారుడు తన హక్కులు, బాధ్యతలను తెలుసుకున్నప్పుడే నాణ్యమైన వస్తువులు, సంతృప్తికర సేవలు పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఒకవేళ ఏదైనా సందర్భంలో మోసాలకు గురైతే న్యాయం పొందేందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు దోహదపడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వినియోగదారులకు వారి హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. నేటి రోజుల్లో అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నాణ్యమైన వస్తువులు, సేవలను గుర్తించేందుకు గల అవకాశాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడు రోజుల జాతర

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని వెంకటాపూర్ తాండ లో ఉన్న శ్రీ జగదాంబ మాత -శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం లో 21వ వార్శికోత్సవ సందర్బంగా మూడు రోజులు జాతర ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ (ఇండియా బంజారా శక్తిపీట్ ప్రధాన కార్యదర్శి పౌరదేవి -అల్ ఇండియా బంజారా సేవా సంఘము జిల్లా అధ్యక్షులు కామారెడ్డి )బధ్య నాయక్ రాథోడ్ పేర్కొన్నారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమనికి పౌరదేవి పితాధిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ వస్తునట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం 17.03.2025 సోమవారం నుండి 19.03.2025 బుధవారం ఉంటుందని ఆయన చెప్పారు. ప్రతి రోజు అన్నదానం, పూజ -భజన కార్యక్రమలు ఉంటుందని, మరియు భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి పూజ -భజన కార్యక్రమం లో పాల్గొని. తీర్ధ ప్రసాదములు స్వీకరించి గురువుగారి దర్శనం పొందగలరని ఆయన సూచించారు.

## పి.యం.శ్రీ లో భాగంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి







గాంధారి మండల కేంద్రంలోని పాఠశాలలో దివ్యంగుల గుర్తింపు రికార్డు సేవలపై అవగాహన కల్పించడానికి వరల్డ్ డిసేబుల్డ్ డే నిర్వహించుకోవడం జరిగింది. మండలంలోని దివ్యాంగ పిల్లల తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. పాఠశాల ప్రధనోపాధ్యాయులు శ్రీ రంగ వేంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలను వినియోగించుకోవాల్సిన బాధ్యత దివ్యాంగ పిల్లలు కలిగిన తల్లితండ్రులు ముందు ఉందని తెలియజేయడం జరిగింది. వారికి ప్రభుత్వము రవాణా సౌకర్యం సహాయబత్యం, రీడింగ్ అలవెన్స్, గర్ల్స్ స్టేఎఫ్యాండ్ తో పాటు ఫిజియోథెరపీ నిర్ధారణ శిబిరాల ద్వారా వారిని గుర్తించి ఉపకరణాలు అందించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు రంగవెంకటేశ్వర్లు తెలిపారు. దివ్యాంగలు సాధించలేనిది ఏదీ లేదని వారిని ప్రోత్సంహించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించే సత్తా కలిగిన వారీగా తీర్చిదిద్దాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలు నిర్వహించి విజేతలు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. స్పెషల్ టీచర్లు శ్రీనివాస్, పెంటయ్య, విజయ్ల సైన్సు టీచర్లు శంకర్ గౌడ్, శరణ్య స్థానిక భవిత సెంటర్ నిర్వాహకులు సాయన్న గారులు పాల్గొనడం జరిగింది.

## పరీక్ష కేంద్రం లో వైద్య సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రం లోని ఇంటర్ పరీక్ష లు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రం లో వైద్య సేవలు అందజేస్తున్నట్లు డాక్టర్ సంగీత్ కుమార్ తెలిపారు. కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి అనరోగ్యకర ఇవ్వందులు పడకూడదానే ఉద్దేశం తో సిబ్బందిని సిద్ధంగా ఉంచామన్నారు. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవాలీబాల్ ,కబడ్డీ ,బ్యాడ్మింటన్, పరుగు పందాల పోటీలను నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. అనంతరంవిద్యార్థులకు బహుమతులను ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూవిద్యార్థులుచదువుతోపాటు ఆటల్లో కూడా రాణిస్తూ ఉంటే మనసు ప్రశాంతంగా ఉండి శరీరం ఫిట్ గాఉంటూఉన్నతవిద్య వైపు అడుగులు వేసివిజయాలను సొంతంచేసుకుంటారనిఅన్నారు .ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలేంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం గ్రామీణ స్థాయి యువతలో ఉన్నటువంటి క్రీడా నైపుణ్యతను వెలికితీయడానికి ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, గ్రామీణ స్థాయిలో ఇలాంటి స్పోర్ట్స్ మీట్ వల్ల ఉత్తమ క్రీడాకారులు బయటకు వచ్చి దేశం కోసం ఎన్నో విజయాలను అందుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ గంగారాం,రమేష్ నాయుడు, సునిల్రాథోడ్, రజని, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్లం ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లను ప్రారంభించిన మండల విద్యాధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ఉన్నత పాఠశాలలో ని ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 వ తరగతులోని వెనకబడిన విద్యార్థుల కోసం కృత్రిమ మేధస్సు ద్వారా బోధించడానికి కంప్యూటర్ లను మండల విద్యాశాఖధికారి నాగేశ్వర్ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో వెనకబడిన విద్యార్థుల కోసం కంప్యూటర్ల ద్వారా విద్యార్థులకు సులువుగా బోధించడానికి,నేర్చుకోవడానికి చక్కని అవకాశాన్ని వినియో గించుకోవాలని, దీనిద్వారా పాఠశాల హాజరు పెంచడానికి ఎంతో ఉపయోగకరంగా కూడా తోడ్పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు ఉపయోగించి విద్యార్థులకు సామర్థ్యాలను పెంపొందించేదే విధంగా కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపి, పద్మశ్రీనివాస్, అయ్యాల సంతోష్, సత్యనారాయణ, గంగాధర్, శ్రావణ్, చైతన్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-03-2025



# ఘనంగా పుస్తక పరిచయ సభ.. ప్రజల జీవితాలను ముందు చదువుదాం

**పుస్తకాలను తర్వాత చదువుదాం**

**ప్రముఖ కవి, రచయిత హెచ్ ఆర్కే**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజంలోని ప్రజల జీవితాలను ముందు చదువుదామని ఆ తర్వాత పుస్తకాలను చదువుదామని ప్రముఖ కవి, రచయిత హెచ్ ఆర్ కే అన్నారు. గొర్రెపాటి మాధవరావు పుస్తక పరిచయ సభ కోటగల్లి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు (గ్రంథాలయం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ పరిచయ సభ నిర్వహణ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టి, సీనియర్ న్యాయవాది వి. సంగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, రచయిత హెచ్ ఆర్కే మాట్లాడుతూ హైదరాబాద్‌లో న్యాయవాద విద్య చదువుతున్నప్పుడు ఎప్పుడు బయట ఉంటావు ఉద్యమంలో ఎప్పుడు లా పుస్తకాలు చదువుతావు అని మాధవరావు అడిగితే పుస్తకాలను ఏముందు ఎప్పుడైనా చదవొచ్చు కానీ ముందు ప్రజల జీవితాలను ముందు చదువుదాం అన్న అని అనేవారని, అంత గొప్ప మేధావి మా మాధవ అన్నారు. ఐక్యత ఘర్షణ లేనిది ఏ ఉద్యమం ఉండదు అని ఇద్దరం అనుకునే వాళ్ళం, అదే వాస్తవం విప్లవ ఉద్యమంలో ఇవి లేకుండా సజీవంగా ఉండలేవు అన్నారు. రష్యా, ఉక్రెయిన్ రెండు దేశాల ఉద్యమం కాదు అది కేవలం అమెరికా చేయిస్తున్న ఉద్యమం అని, దాని ప్రయోజనాలు దానికి ఉన్నాయి అన్నారు. ప్రపంచంలో చాలా దేశాల్లో రెండు దేశాల మధ్య గొడవలు జరుగుతున్నాయి అంటే అది అమెరికా ఆధిపత్యం కోసం ఆ దేశం పై ఆధార పడటానికి, ఆ దేశాల్లో ఉన్న సహజ సంపద, చమురు, ఖనిజాలు దోచుకోవడానికి, ఆయుధాలు అమ్ముకోవడానికే అన్నారు. ఎలాన్ మాస్క్ కు ట్రంప్ బానిస, ట్రంప్ కు మోడీ బానిస, మోడీకి చంద్రబాబు, రేవంత్ రెడ్డి బానిస అని దాని కోసమే పని చేస్తారు కానీ ప్రజా ప్రయోజనాల కోసం కాదని అది అంత బూటకం అన్నారు. మాధవ రావుకు దేశంలోని అన్ని విషయాల పట్ల విశాల అవగాహన ఉన్నవ్యక్తి అని ఆర్థిక రంగం నుంచి సాంస్కృతిక రంగం వరకు అపార పరిజ్ఞానం ఉన్న వ్యక్తి మాధవ రావు కు దక్కిందన్నారు. భిన్న అభిప్రాయాల్ని స్వీకరించే గొప్ప మేధావి మాధవ రావుడి నాన్నారు. పొద్దు దినపత్రిక మాజీ సంపాదకులు బైస రామదాసు మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారం మాధవ రావు అని, అలాంటి వ్యక్తి ఒక గ్రంథాలయాన్ని నడిపించడంలో ఆయన కృషి చాలా గొప్పది అన్నారు. శ్రామికుల కాలనీలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి ఉచితంగా చదువుకోవడానికి దోహదపడటం చిన్న విషయం కాదన్నారు. ఈ సభలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టి ఆకుల పాపయ్య, తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత లు ప్రసంగించారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టీ డాక్టర్ రాం మోహనరావు, గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో కృష్ణా గోపాల రావు, వి. సంగం, వి. భాస్కర్, పరుచూరి శ్రీధర్, నీలం సాయి బాబా, ఎల్. బి. రవి, ఎం. శివ, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగులు, రమేష్, ఆకుల అరుణ, వి. భూమయ్య, దాసు, రాజేశ్వర్, గొర్రెపాటి మాధవ రావు జీవిత సహచరి మీనా సహాని, కూతురు మధుమిత, కవులు , కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు సాయరెడ్డి, సత్యం, సిర్ప లింగం, బి. నాగభూషణం, సల్ల సత్యనారాయణ, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాదు జిల్లాలో లా అండ్ ఆర్డర్ అదుపు చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్న డ్రగ్స్, గంజాయి, మారకద్రవ్యల పైన ఉక్కు పాదం మోపి యువతను వాటి బారిన పడకుండా రక్షించాలని అన్నారు. మారకద్రవ్యల పై పోలీస్ శాఖ వారు కళాశాల విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నగరంలో వరుస దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఆటో, బైక్ దొంగతనాలు అరికట్టి ప్రజలకు రక్షణగా నిలవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య, ఫుట్ పాత్ కబ్జాలు, అక్రమ భూ కబ్జాలపై ప్రతేక ద్రుష్టి పెట్టాలని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అండగా నిలవాలన్నారు. జిల్లా అభివృద్ధి, లా %డ% ఆర్డర్ కాపాడటంలో పోలీస్ శాఖ వారు తీసుకునే ప్రతి అంశంలో ఎమ్మెల్యేగా తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేసారు.

# ప్రజలు కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వరు...





**మాజీ ఎంపీపీ శ్రీనివాస్...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎన్నికల ముందు ఇచ్చిన 420హామీలు నెరవేర్చకపోవడంతో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు తిరగనిచ్చే పరిస్థితి లేదని, మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డిని అకారణంగా సభనుండి సస్పెండ్ చేసారని ఎడపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్,బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాంలు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఎడపల్లి మండల కేంద్రం శివారులోని సాటా పూర్ గేటు వద్ద బోధన్- నిజామాబాదు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ బిఆరెస్ మండల నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాంలు మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను,6 గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా అమలు చేయలేదని దీనివల్ల కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అన్యాయంగా అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసారని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షధోరణి అవలంబిస్తుందని,అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెన్షన్ చేయడం దారుణమని నాయకులు పేర్కొన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, రవీందర్ గౌడ్, ఇస్తారి,సురేష్, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, సురేష్ గౌడ్, రాజారెడ్డి, యాదగిరి గౌడ్, నర్సయ్య, శ్రీధర్, హన్మాండ్లు,సుమన్, కృష్ణ, జోగ్గరి మోహన్, దొడ్డి శ్రీనివాస్, దశరథ్, సాధిక్,అశోక్, సంతోష్, తదితరులున్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో బాన్స్వాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి (బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్) మాజీ ఎమ్మెల్యే. వారితో కలిసి పాల్గొన్న పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (బాన్స్వాడ మలిదశ ఉద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారు ) మాలెపు వెంకట్ రెడ్డి, ఎలమంచిలి శ్రీనివాస్, పాత బాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్, ప్రతాప్ సింగ్, నందు పటేల్, కిషోర్ యాదవ్, అంజద్ ఖాన్, రఫీ, బండిపెద్ద సాయిలు, దడిగే హైమద్, మహబూబ్, మంజూరు, హర్షత్ ఖాన్, తదితరులు, పాల్గొన్నారు.

# రిషప్షన్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం రాత్రి 9:00 గంటలకు నస్రుల్లాబాద్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్(బాబు) మేనకోడలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాదెళ్ల రమేష్ కుమారుని రిషప్షన్ జి ఆర్ ఆర్ కన్వెన్షన్ బాన్సువాడలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, తదితరులున్నారు.

# సిద్దాపూర్ వాసికి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



వర్ని మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ ఉదయ్ ఇటీవల విడుదలైన గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షా ఫలితాల్లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాకోరా సొసైటీ ఛైర్మన్ దశరథ్ నాయక్ ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బర్దావల్ హీరాలాల్, కానా నాయక్, గజిరామ్ నాయక్, బస్సీ సరిచంద్, బామన్ బీర్మల్, గోపాల్, మంగ తదితరులున్నారు.

# పిడి ఎస్ బియ్యం పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని గోశాల రహదారిలో గల ఉమా మహేశ్వరి రైస్ డిపోలో పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్నారన్న సమాచారంతో పట్టణ ఎస్ఐ మహేష్, ఏఎస్ఐ చిరంజీవి, కానిస్టేబుల్ లు రవి ,శ్రీకాంత్ శనివారం దాడులు నిర్వహించారు .పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని స్టేషన్ కు తరలించారు. వాహనంలో 15 నుండి 20 కింటాళ్ల బియ్యం ఉన్నట్లు సీఐ వెంకట్ నారాయణ తెలిపారు.

# జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తి వేయాలి.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ప్రజా సమస్యల పై గొంతెత్తుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతే సభ నుంచి సస్పెండ్ చేయడం తగదని బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పాలన నియంతృత్వ పోకడలతో ఉందని అన్నారు. సస్పెన్షన్ ఎత్తి వేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నక్క లింగారెడ్డి, బెంజేర్ గంగారాం,రవిశంకర్ గౌడ్,శంకర్ గౌడ్,ప్రవీణ్ నాయక్, అహమ్మద్,సాగర్, నసీర్ పటేల్, సాయిలు, ఇంతియాజ్ పటేల్,సుధాకర్ తదితరులున్నారు.



# కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం పేదలకు రంజాన్ కిట్లు

**షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త- నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





కులమతాలకతీతంగా రంజాన్ కిట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు సందర్భంగా ఎన్ ఎన్ ఫంక్షన్ హాల్ లో పేద హిందూ, ముస్లింలకు నిత్యావసర వస్తువులు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసంలో పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు అందించడం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారాపేద ప్రజల పక్షం వహించి శాంతి న్యాయం కోసం అభివృద్ధికోసం పేద ప్రజల పక్షాన పాటు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశవ వేణు, పట్టణ నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని శ్రేణుల ధర్నా..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సస్పెన్షన్ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీపై ప్రభుత్వానికి నిలదీస్తే జగదీశ్ రెడ్డి ని అన్యాయంగా సస్పెన్షన్ చేశారని ఆరోపించారు. బారాస అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు బాన్సువాడ మండల కేంద్రంలో నీ అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై టిఆర్ఎస్ శనివారం ధర్నా నిర్వహించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా, తెలంగాణ పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బారాస నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, బురిగారి మహేష్, చాకలి సాయిలు, శివకుమార్ సూరి, ఆటో మౌలా, గౌస్, ఎర్రవటి సాయిబాబా, తో పాటు తదితరులు, పాల్గొన్నారు.


# ఎనిమిది టన్నుల పిడిఎస్ రైస్ స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త -బోధన్

బోధన్ పట్టణంలో సుల్తాన్ కిరణ షాప్,వినాయక రైస్ డిపో,శ్రీసాయి రైస్ డిపో గోదాములపై దాడులు నిర్వహించి పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకొన్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జీ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో మూడు షాపులకు చెందిన గోదాంల పై దాడులు నిర్వహించారు. దాడులలో ఎనిమిది టన్నుల పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రెండు లక్షల ఎనబై వేల రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య,టాస్క్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.



# నేరల్ తండా యువకుడి విద్యా ప్రస్థానం



టైమ్స్ అఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలం నేరల్ తండాకు చెందిన బర్దావల్ మేఘరాజ్ దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరారు. ఆయన మాట్లాడుతూ తన విద్యా ప్రయాణంలో తనకు అండగా నిలిచిన తల్లిదండ్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతోనే ఈ వృత్తిని ఎంచుకున్నానని మేఘరాజ్ తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తానన్నారు. నేరల్ తండాలో హర్షాతిరేకాలు : మేఘరాజ్ దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడంతో నేరల్ తండాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలోని యువకులు మేఘరాజ్‌ను అభినందించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-03-2025


# రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షస పాలన కొనసాగుతుంది

**అసెంబ్లీలోఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం**

**ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్**

**తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్**

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతుందని,ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపాడని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ అసమర్థతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సమావేశాలను నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు.బీఆర్ఎస్ నారాయణపూర్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ అధ్యక్షత ధర్నా కార్యక్రమం నిర్వహించారు .తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపురం మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు. తదనంతరం కోతులపురం గ్రామంలో మొదటి విడుతలో ఇందిరమ్మ ఇండ్లుకు అరువురాలైన నోముల శివాని సుకుమార్ కి గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రం అందజేసి ఇపుడు రద్దు చేశారని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మండలంలో నిజమైన అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . లేని యెడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ రెడ్డి , జిల్లా నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, శివరాత్రి విద్య సాగర్, బీఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, మన్నె చిత్రసేనారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, తిరుమలేశ్, వీరమాళ్ల జంగయ్య, గంగాదేవి సత్తయ్య, వడ్డేపల్లి గలయ్యా, శ్రీనివాస్, రాసల వెంకటేష్, యువజన నాయకులు రాచకొండ గిరి, జక్కిడి యాదిరెడ్డి, బోయ శ్రీరాములు తదితరలు పాల్గొన్నారు.

## పండుగ పూట విషాదం..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



పండుగపూట విశాద ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. మాక్లూర్ మండల చిన్నపూర్ గ్రామానికి చెందిన గోగుల సాయిలు వయస్సు 30 సంవత్సరాలు కలిగిన వ్యక్తి ,14 తేది హెూలీ సందర్భముగా స్నేహితులతో కలిసి హెూలీ రంగులు చల్లుతు సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం స్నేహితులతో కలిసి, చిన్నపూర్ గ్రామ శివారులో గల గాజులకుంట చెరువులో కి స్నానానికి వెళ్లారని, ప్రమాద వషాత్తు గోగుల సాయిలు నీట మునిగి గల్లంతయ్యారని తెలిపారు. ఇట్టి విషమై గోగుల సాయిలు భార్య గోగుల గంగు పిర్యాదు మేరకు గాలించగా, 15 తేది శనివారం మృతి చెంది నీటమునిగి యున్నడని, ఉదయం 10:30 గంటలకు శవం లభ్యమయ్యిందని, శవపంచనామా జరిపి, పోస్ట్ మార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వాసువత్రికి తరలించామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ హాకీ టోర్నమెంట్‌కు జిల్లా బృందం పయనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ హాకీ టోర్నమెంటుకు నిజామాబాద్ జిల్లా బృందం పయనం అయింది. తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 18 వరకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పురుషుల హాకీ టోర్నమెంట్ కు నిజామాబాద్ జిల్లా జట్టు ఎంపికలను ఇటీవల నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపికైన జట్టు ఈనెల 15వ తేదీన మధ్యాహ్నం హుజరాబాద్ కు బయలుదేరుతుందని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి మాట్లాడుతూ ఎంపికైన జట్టును అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో మన జిల్లాకు మొదటి స్థానం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొండ్రా అంజు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సడక్ నాగేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు జిన్నా గంగాధర్, నర్సింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా వినియోగదారుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ డిఎస్ఓ ఆఫీసులో ప్రపంచ వినియోగా దారుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా లీగల్ మెట్రాలజీ తూనికల కొలతల అసిస్టెంట్ కంట్రోలర్ విజయ పార్థసారథి, అడిషనల్ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, ఏ ఎస్ ఓ రవి, మెప్మా తాసిల్దార్ విజయ, లీగల్ మెట్రాలజీ జిల్లా ఇన్స్పెక్టర్ సుజాత అలి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి మహాదేవుని శ్రీనివాస్, యాటకర్ల దేవేష్, పొడపల్లి అనిల్, వివిధ వినియోగదారుల శాఖల రాజేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష కార్యదర్శులు వినియోగదారుల హక్కుల గురించి వినియోగదారులు ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా రసీదు పొందాలని, వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హక్కుల గురించి వారి ప్రసంగంలో తెలియజేసినారు.

## నేడే పతంజలి యోగ ఆధ్వర్యంలో మట్టిస్నానం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎండాకాలం సందర్భంగా చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని అలాగే సోరియసిస్ వంటి దీర్ఘకాలిక, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మట్టి స్నానం ఆచరిస్తే చర్మంపై సూక్ష్మ రంధ్రాలు పరిశుభ్రమై చర్మ వ్యాధులు నయమవుతాయని పతంజలి యోగ శిక్షకులు పేర్కొన్నారు.ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ బోటింగ్ పాయింట్ వద్ద పతంజలి యోగగురువు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదివారం ఉదయం 7గంటలకు (మడ్ బాత్)మట్టిస్నానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చర్మ సమస్యలు తలెత్తుతాయని అలాగే దీర్ఘకాలిక చర్మ సంబంధించిన వ్యాధులు బాధపెడుతున్నా మట్టిస్నానం ద్వారా చర్మ రోగాలు నివారించుకోవచ్చని వారు తెలిపారు.మట్టి స్నానంలో ఉపయోగించే పుట్ట మట్టిలో వివిధరకాల వనమూలికలను,గోమూత్రాన్ని కలిపి మృతిక స్నానాకి ఉపయోగిస్తారన్నారు.చర్మ వ్యాధుల నుండి కాపాడుకోవాలనుకొనే వారు వనమూలికలతో కూడిన మట్టిని శరీరానికి అంతటా రాసుకొని రెండు గంటల పాటు ఎండలో నిలబడి ఈ మట్టిస్నానం ఆచరించాలని వారు పేర్కొన్నారు.దీంతో శరీరం మంచి కాంతివంతంగా తయారవడమే కాకుండా చర్మ వ్యాధులు దూరమౌతాయన్నారు.ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## సబ్ జూనియర్ ఏషియన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ భారత జట్టులో జిల్లా క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఏషియన్ సాఫ్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు భారత జట్టులో జిల్లాకు క్రీడాకారులు చోటును సాధించినట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి గంగ మోహన్ తెలిపారు. ఈనెల 25 నుంచి 31 వరకు పులి, నాన్ టౌవ్, తైవాన్ దేశంలో జరగనున్న సబ్-జూనియర్ (అండర్-15) ఏషియన్ మహిళల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు భారత జట్టులో జిల్లా క్రీడాకారులు బి. నిశిత, జి వర్షిని, డి. కీర్తన (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), ఆర్. సౌజన్య (సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఆర్మూర్) ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి



మర్కంటి గంగా మోహన్ తెలిపారు. నవంబర్ 23 నుంచి 24 వరకు చత్రపతి శివాజీ జిల్లా క్రీడా స్టేడియం జల్గావ్ మహారాష్ట్రలో జరిగిన మొదటి సెలక్షన్ ట్రయల్స్ శిక్షణ శిబిరంలో పాల్గొని భారత ప్రబబుల్స్ జట్టుకు ఎంపికై జనవరి 18 నుంచి 24 వరకు ఇండోర్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన రెండవ సెలక్షన్ ట్రయల్స్ శిక్షణ శిబిరంలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి భారత జట్టుకు ఎంపికై ఈనెల 15 నుంచి 20 వరకు న్యూఢిల్లీలో జరిగే మూడవ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ అభినందించారు.

# 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

- **జనజీవనస్రవంతిలోకి వివిధ కేడర్ల సభ్యులు**
- **రెండున్నర నెలల్లో 122మంది లొంగుబాటు**
- **ప్రభుత్వఫలాలు అందేలా చూస్తాం : పోలీసుల ప్రకటన**

లక్ష్మీదేవిపల్లి: నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 64 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొం గిపోయారని ఐజి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మం డల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటాలియన్, సిఆర్‌పిఎఫ్ అధికారులు, ఆదివాసీ ప్రజల అభివృ ద్ధి.సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమా లు, ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆ క ర్షితులై లొంగిపోయారన్నారు. లొంగిపోయిన మావోయి స్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తు న్న సౌకర్యాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడిచిపె ట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలి సి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించు కున్నారన్నారు. ఎసిఎం 1, పార్టీ మెంబర్లు 10 మంది, ఆర్‌పిసి కమిటీ మెంబర్లు 9 మంది, ఆర్‌పిసి మిలీషియా సభ్యులు 19 మంది, ఆర్‌పిసి దక్షక్ సభ్యులు 11 మంది, ఆర్‌పిసి సిఎన్‌ఎం 6, ఆర్‌పిసి జిఆర్‌డి సభ్యులు 8 మంది లొంగిపోయిన వారిలో ఉన్నారని వివరించారు. గడిచిన రెండున్నర నెలల కాలంలో వీరితో కలిపి 122 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా




తక్షణమే అందేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ లేక స్వయంగా కానీ, తమ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లలో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద కానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి రోహిత్‌రాజు, భద్రాచలం ఎఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, సిఆర్‌పిఎఫ్ అధికారి రితేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్పిక్యాంప్‌లో మాథ్స్ ల్యాబ్ మొదటి వార్షికోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం ఏఆర్పిక్యాంప్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాథ్స్ ల్యాబ్ ఏర్పాటు అయి శనివారం నాటికీ సంవత్సరం పూర్తిఅయింది.ఈ మేరకు పాఠశాలలో వార్షిక అభివృద్ధి పై చర్చించారు. ఈ సంవత్సర కాలంలో విద్యార్థుల్లో గణితం అంటే ఆసక్తి, అభిరుచి నేర్చుకోవాలని తపన ఏర్పడిందని, విద్యార్థుల్లో గణితం పట్ల భయం కూడా పోయి గణిత విషయాలను సులభంగా అర్థం చేసుకుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ పేర్కొన్నారు. పాఠశాలలో గణిత ల్యాబ్ ను ఆపాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి కృష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.గణిత ల్యాబ్ వలన విద్యార్థుల్లో చాలా మార్పులు వచ్చినవని గణిత బోధన చాలా సులభతరంగా మారిందని అన్నారు.విద్యార్థుల్లో ప్రయోగపూర్వ పరిశీలన, ప్రశ్నించే తత్వము,తార్కిక ఆలోచన మెరుగుపరుచుకోవడానికి గణిత ల్యాబ్ చాలావరకు ఉపయోగకరంగా ఉందని గణిత ఉపాధ్యాయులు ఎం సురేందర్,ఎం సాయిలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగమ్మ,ఉపాధ్యాయులు సరిత, స్రవంతి,సురేందర్ గౌడ్, జయలక్ష్మి, సౌజన్య, గంగారం, రాజేశ్వర్, శివానంద్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎడపల్లిలో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలేనిరాహార దీక్షలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని ఉద్యోగ నియామకాలను చేపట్టాలని ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికీ మూడో రోజుకు చేరుకొన్నాయి. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకురిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి..ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట భద్దత కల్పించకుండా గ్రూప్ 1,గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయడం ఆపాలని,అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చినటువంటి హామీ ప్రకారం అన్ని నియామకాల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా మాదిగ నిరుద్యోగులు వర్గీకరణ లేక నష్టపోయారని అన్నారు.గ్రూప్ 1, గ్రూప్ 2 ,గ్రూప్ 3యొక్క ఫలితాలను ఎస్సీ వర్గీకరణ అమలు పరచకుండా ఫలితాలను విడుదల చేయడం వల్ల మాదిగలకు నిరుద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట బద్దత కల్పించి గ్రూప్స్ ఉద్యోగాలలో మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాదిగల మీద కపట ప్రేమ ఆపి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట భద్దత తెచ్చి మాదిగల పట్ల నిజమైన ప్రేమను చూపాలని చమత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు పిల్లన గోవి సావిత్రి మాదిగ,ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పెరవలి నాగభూషణం మాదిగ, తాడెం అబ్బయ్య మాదిగ, చింతలలక్ష్మి, నాగవ్వ,తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-03-2025


# యాదాద్రి భువనగిరి జిల్లాలో
# పేకాట స్థావరాలపై దాడులు..

- 19 మంది అరెస్ట్.. అందులో సంపన్నులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు
- కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుగుతున్న బొమ్మలరామారం పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

సంపన్నులు రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు పాత్రికేయులు, పబ్ కల్చర్ అలవాటు పడి పేకాట పాపారాయులుగా సమాజంలో చలామణి అవుతున్న విషయం తెలిసిందే. వంచనకు, న్, వేదికగా, కనిపిస్తున్న 13 పేకాట ముక్కలతో పలువురు కలిసి ఆడే జూదాన్ని రమ్మీ ఆట అంటారు. ఈ ఆట సంపన్నులకు, అన్ని వర్గాల వారికి 13 మొక్కల ఆట కేవలం అదృష్టం, చాకచక్యం తో పేకాట ముక్కలను ముందస్తు ఆలోచనతో పేక ముక్కల సీక్వెన్స్, ట్రీప్లెట్, సహజ సిద్ధంగా జోకర్ ముక్కతో కొనసాగే పధమూడు ముక్కల ఆటను పురుషులు స్త్రీలు అనే భేదం లేకుండా ఆటను వ్యసనంగా మార్చుకుంటున్నవారు బికారీలుగా మారటం కూడా సమాజ చూస్తుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాద్ భాగ్యనగరానికి గతంలో చౌటుప్పల యాదగిరిగుట్ట ఆలేరు పోచంపల్లి మండలాలలో ప్రముఖులు స్థావరాలుగా చేసుకొని పేకాట ఆడుతున్న వారిపై విశ్వసనీయ సమాచారాన్ని సేకరించుకొని మెరుపు దాడులు చేసి వారిపై కేసు నమోదు చేసిన చరిత్ర భువనగిరి రాచకొండ పోలీసులది. శుక్రవారం మధ్యాహ్నం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం ఎస్సైకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారి మండలపరిధిలోని మర్యాల గ్రామ శివారులో గుండు ముత్తయ్య అనే ప్రముఖ వ్యక్తి యొక్క మామిడి తోటలో పోలీసుల బృందం మెరుపు దాడి చేసి తనిఖీ చేయగా హైదరాబాద్, యాదగిరిగుట్ట, భువనగిరి ప్రాంతాలకు చెందిన 1) గుండు ముత్తయ్య, 2) కళ్ళెం కృష్ణ, 3) లింగాల సతీష్, 4 )ఆరే వెంకటేశ్, 5) చెదుడుపు రాజు, 6) లింగాల సుధాకర్, 7) కంసాని రాము, 8) డీకొండ శ్రీకాంత్, 9) సూదగాని గోపాల్, 10) గడ్డమీది శివలింగం, 11) జగిని విజయ్, 12) గొర్ల నవీన్, 13) గంధం భాను చందర్, 14) పింజరం దినేష్, 15) చుంచు చంద్రమౌళి, 16) బద్దుల మురళి , 17) గందమల్ల మనోజ్ , 18) MD. జమాల్ , 19) చీర సత్యనారాయణ మొత్తం 19 మంది వ్యక్తులు వేలాది








రూపాయల డబ్బుతో మూడుముక్కలు, 13 పేకాట ముక్కలు రమ్మి జూదాన్ని ఆడుతు పట్టుబడినట్లు బొమ్మలరామారం ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి ఆరు బండిళ్ల పేక ముక్కలు, వారి సెల్ ఫోన్లతో పాటు వారినుంది. రూ.81,290 వేలను స్వాధీనం చేసుకున్నారు. వీరందరిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్సై శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ

### విధులు పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని చిన్న బీరువల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బి మనోహర్ కి శనివారం మండల పంచాయతీ అధికారి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి మేము జారీ చేశారు ఉన్నతాధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరవుతూ ఇంటి పనుల వసూళ్లు, ఇందిరమ్మ ఇళ్ల లిస్టు, రైతుల వ్యవసాయ భూముల పరిశీలించుట ఉన్నతాధికారులకు నివేదికలు పంపటంలో అలసత్వం ప్రదర్శిస్తున్న కార్యదర్శి బి మనోహర్ కి గతంలో కూడా పలుమార్లు ఉన్నతాధికారులు ఆదేశాలు బేఖాతరు చేశారని ఆయన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, శనివారం మెమో జారీ చేశారు, దీనిపై లిఖితపూర్వకంగా ఉన్నతాధికారులకు సంజాయిషీ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు ఈ సందర్భంగా పంచాయతీ అధికారి శాస్త్రి మాట్లాడుతూ విధులు పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# మొరం అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో శనివారం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది కలిసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న మావంది గ్రామ శివారులో ఆరిద్ర నాది లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జేసీబీ ని ఉపయోగించి మొరం రవాణా చేస్తున్న నాలుగు టిప్పర్లను పట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రైతులకు సాగు నీరు సక్రమంగా అందుతున్నాయా ..? వ్యవసాయ కరెంటు ఎలా ఉంటుంది...? అని రైతుల్ని జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ అడిగి తెలుసుకొన్నారు. శనివారం నాగులవంచ లో ఖమ్మం –బోనకల్ రోడ్డు ప్రక్కన గల సీతంపేట మేజర్ కాల్వని జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మార్చి నెలాఖరు వరకు వారబంది లేకుండా సాగర్ నీళ్లు అందిస్తామన్నారు. మార్కెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, కాల్వకట్టల ఆక్రమణలకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలిశిందిగా తహసీల్దార్, ఇరిగేషన్ అదికారుల్ని ఆదేశించారు. అలాగే నాగులవంచలో ఆధార్ సెంటర్ ప్రతిపాదన పంపాలిశిందిగా తహసీల్దార్ ని ఆదేశించారు.శాఖ గ్రంధాలయం ఏర్పాటు కు హామి ఇచ్చారు. జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ తమతో కాల్వకట్ట పై క్రింద కూర్చోని మమేకమై సాధక బాధలు తెలుసుకోవడంతో రైతులు తమ అనందాన్ని వ్యక్తం చేశారు. పామాయిల్ పంట వైపు మొగ్గు చూపితే మంచి లాభాలు గడించవచ్చని కలెక్టరు రైతన్నలకు సూచించారు. పెడ్డింగ్ లో ఉన్న దళిత బందు డబ్బులు అసెంబ్లీ సమావేశలా అనంతరం ఈనెల ఆఖరికి జమ చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పలు సమస్యల్ని జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ దృష్టి కి తీసేకెళ్లారు. కార్యక్రమంలో జిల్లా,మండల అధికారులు, తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ,గిరధావర్లు రఘు, జయకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ మల్లేశ్వరి, వ్యవసాయ శాఖ ఏవో మానస, ఏఈఓ కళ్యాణి, విద్యుత్ శాఖ సిబ్బంది, మండల నాయకులు కొప్పుల గోవిందరావు , నారపోగు కొండలరావు, తోటకూరి ప్రగతి,చట్టు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,గ్రామ పెద్దల చావా అరుణ్ కుమార్ ,నన్నక అప్పారావు ,ఆలస్యం బసవయ్య,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, తోటకూర నాగేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్, కంభం నాగేశ్వరరావు,ముత్తినేని వెంకటేశ్వరరావు ,బైరి శ్రీరాములు, ఎల్లంపల్లి అప్పారావు ,పరిటాల లక్ష్మణ స్వామి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)..

రోజని స్పష్టం చేశారు. మహిళలను రాజకీయాల్లోకి రావాలని పిలుపునిస్తూనే తన ఇంట్లోని మహిళలను తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూనే, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని అంటూనే ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదు అని సూచించారు. గతంలో కేసీఆర్ తో పాటు తమ కుటుంబంలోని చంటి పిల్లలను కూడా వదిలిపెట్టకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు అవి తిరిగి ముఖ్యమంత్రికే వస్తున్నాయని చెప్పారు. మనం కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం... ఇవాళ ఏం చేస్తామో మళ్ళీ అది మనకు వాపస్ వస్తుందన్నారు. గత ఐదు, ఆరు సంవత్సరాలలో వాళు చేసిన పనే తిరిగి వాళ్లకు చుట్టుకుంటున్నదని, అది ఎవరు చేయిస్తున్నది కాదని వ్యాఖ్యానించారు. మంత్రులు కూడా చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారని, సభలో ఉంటే ఉండండి లేదంటే వెళ్లిపోండి అని చాలా దురుసుగా దురాహంకారంతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీలను ఉద్దేశించి మాట్లాడారని విమర్శించారు. ఇటువంటి అహంకార పూరితమైన వ్యాఖ్యలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మండలిలో ప్రతిపక్ష నేత మధుసూజనా చారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని మండిపడ్డారు.

# పల్లా భట్టి

(మొదటి పేజీ తరువాయి)..

ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు.

### 2 లక్షల మంది విద్యార్థులు బడిమానేశారు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

గత ప్రభుత్వ హయాంలో (2014– నుంచి 2023 వరకు) 30మందికి పైగా వీసీలను నియమించినట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించా రు. దాదాపు 2లక్షల మంది విద్యార్థులు ఎం దుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

# కృష్ణా జలాల పాపం కాంగ్రెస్‌దే..

(మొదటి పేజీ తరువాయి)..




వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీ డియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కెసిఆర్ చావు కోరుకోవడం తప్పు అని, అందుకే అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టిఎంసిల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్ రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఇఎన్‌సి అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పిజెఆర్ కొట్లాడారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని, తాము 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఎపి సిఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారని, కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కెసిఆర్ అని హరీష్‌రావు గుర్తుచేశారు. 573 టిఎంసిల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బిఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం అని, కృష్ణా నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కెసిఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని తెలిపారు. హుజూర్‌నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# కేసీఆర్ దమ్ముంటే అసెంబ్లీకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)..

నియంత్రించాల్సిన బాధ్యత పెద్దమనిషిగా కేసీఆర్‌కు లేదా అని అడిగారు. బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశాల్లో ఎమ్మెల్యేలకు ఆయన చేసిన దిశానిర్దేశం ఇదేనా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా, ఎవరైనా చనిపోతే కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావులు తలుపులు వేసుకొని డాన్సలు చేస్తూ, పైశాచికానందం పొందుతున్నారనీ తీవ్రంగా దుయ్యబట్టారు. అబద్ధాల పునాదుల మీద తాము ప్రభుత్వాన్ని నడపబోమనీ, పాలనాంశాలన్నీ పూర్తి పారదర్శకంగానే ఉంటాయని స్పష్టం చేశారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడతాం : రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయి. వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ”గవర్నర్ ప్రసంగం లేకుండానే 2022 బడ్జెట్ సమావేశాలు ప్రారంభించారు. 2023లోనూ దాన్నే కొనసాగిద్దామని చూశారు. న్యాయస్థానం కఠినంగా వ్యవహరించడంతో గవర్నర్ ప్రసంగానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. బలహీన వర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవ హేళన చేసింది. అన్ని రకాల రాజ్యాంగ వ్యవస్థల్ని ధ్వంసం చేశారు. మంత్రివర్గం ఆమోదించిన అంశాలనే ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. మాది కాంగ్రెస్ ప్రభుత్వం. మా విధానాలు, ఆలోచనలు, మేం ప్రజలకు చేసిన పనులు మాత్రమే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి. ఈ మాత్రం అవగాహన లేని వాళ్లు మంత్రులుగా చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పటి మంత్రివర్గ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం కొనసాగిందా?” అని ప్రశ్నిం చారు. బీఆర్ఎస్ నేతలకు అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదనీ, తాము అలాంటి తప్పులు చేయబోమని అన్నారు. గవర్నర్ వ్యవస్థను గౌరవిస్తామనీ, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ఏమైనా సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

ఢిల్లీ వెళ్తే తప్పేంటి? : ”రాష్ట్రానికి రావల్సిన నిధులు, ప్రాజెక్టుల అనమతుల కోసం 32 సార్లు కాదు మరో 300 సార్లు ఢిలీ వెళ్తా. దానిలో తప్పేముంది?” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తానెలాంటి దుబారా ఖర్చులు చేయట్లేదని వివరణ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాలకు పెద్దన్నలాంటి వారే. పాలనలో భాగంగా ఆయన్ని కలవడంలో రాజకీయం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయి. దానికోసం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించాలి. ‘ప్రధానిని గౌరవించే విజ్ఞత మాది. రాజకీయాలు చేసే టైంలో నేను కాంగ్రెస్ నేతను.. ఆయన బీజేపీ నేత. రాష్ట్ర అవసరాల కోసం అవసరమైతే బీజేపీ శాసనసభాపక్షనేత ఏ మహేశ్వర్‌రెడ్డిని ఢిల్లీ తీసుకొని వెళ్తాం. ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నాలుగు సార్లు కలిశాం. నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిశాం. కేంద్రంలో నేను కలవని కేంద్రమంత్రి ఎవరూ లేరు’ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

కృష్ణా జలాలపై చర్చకు సిద్ధం: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎప్పుడు అసెంబ్లీకి వస్తే అప్పుడు కృష్ణా జలాలపై చర్చించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ అంశంపై తమ వాదన తప్పని కేసీఆర్ నిరూపిస్తే, తానే స్వయంగా క్షమాపణలు చెప్తానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీనటి, అప్పటి నగరి ఎమ్మెల్యే రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని, రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. కానీ మహబూబ్‌నగర్ ప్రజలు కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకొని రాజకీయ భిక్షపెడితే, గుండెల మీద తన్నారని విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే నాగార్జునసాగర్ పైకి సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయనీ, అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నారని వివరించారు.

కేసీఆర్ వందేండ్లు ప్రతిపక్షంలోనే ఉండాలి : మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదనీ, అందుకే బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉంది’ అని అన్నాననీ, దీనిలో తప్పేముందని సీఎం ప్రశ్నించారు. దాన్నేదో వ్యక్తిగతంగా కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీశ్‌రావు విమర్శిస్తున్నారనీ, తానుమాత్రం కేసీఆర్ వందేండ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. కేసీఆర్ కుర్చీని తాను లాగేసుకున్నాననీ, ఇక ఆయన దగ్గర ప్రతిపక్షనేత కుర్చీ మాత్రమే ఉందనీ, దానికోసమే హరీశ్‌రావు, కేటీఆర్ ఆరాట పడుతున్నారేమో తనకు తెలీదని వ్యంగ్యంగా అన్నారు.

తాట తీస్తా : మీడియా పేరుతో నోటికొచ్చింది మాట్లాడుతూ పోస్టులు పెడితే బట్టలూడదీసి కొడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ధరణిని రద్దు చేసి, భూభారతిని తెచ్చి పేదల భూముల్ని పేదలకే ఇవ్వాలని తాను ప్రయత్నం చేస్తుంటే కోపం పెంచుకున్నారా అని ప్రశ్నించారు. మీడియా పేరుతో పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి పార్టీ ఆఫీసుల్లో పెడుతున్నారనీ, వాళ్లు నోటికొచ్చిన మాటలతో రికార్డింగ్ చేసి సోషల్ మీడియాలో పెడితే పోలీసులు కేసులు పెట్టక ఏం చేస్తారని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వాడుతున్న భాషను ఒకసారి చూడాలనీ, అసలు జర్నలిస్టులు అనే పదానికి నిర్వచనం ఏంటని ప్రశ్నించారు. ”ఎవరు పడితే వాళ్లు ఒక ట్యూబ్ (ఛానెల్) పట్టుకొని ఇష్టారాజ్యంగా మాట్లాడితే జర్నలిస్టులు అవుతారా? వాళ్లు వాడే భాష చూస్తే రక్తం మరిగిపోతోంది. ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం. కుటుంబసభ్యులను అంతేసి మాటలు అంటుంటే చూస్తూ ఎలా ఊరుకుంటాం’ అని అడిగారు. ”నా భార్యను, బిడ్డను తిడితే నాకు నొప్పి అవుతుంది. ఒక ఆడపిల్లను అవమానిస్తుంటే మీకు నొప్పి రాదా? మనం ఏ సంస్కృతిలో ఉన్నాం. ఇలాగే ఉంటాం అంటే ఒక్కొక్కరి తోలు తీస్తా. ప్రజా జీవితంలో ఉన్న మా గురించి మాట్లాడండి. విమర్శించండి. అంతేకానీ ఇంట్లో ఉన్న ఆడవాళ్లపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు. వాళ్లు తిట్టిన తిట్ల చోట నా పేరు తీసేసి మీ పేరు రాసుకొని వినండి. అవి విన్నాక అన్నం తినబుద్ధి అవుతుందేమో చూడండి%ూ% అంటూ ఫైర్ అయ్యారు. జర్నలిస్టు సంఘాలు అసలైన జర్నలిస్టులు ఎవరో గుర్తించి జాబితాలు ఇవ్వాలనీ, దానిలో ఉన్నవారు తప్పులు చేస్తే ఏం చేయాలో వారే నిర్ణయించాలని చెప్పారు. ఆ జాబితాలో లేనివాళ్ళను క్రిమినల్స్‌గానే చూస్తామని హెచ్చరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999